ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

బుధవారం | 04 డిసెంబరు, 2024 | పేజీలు : 06


## ధాన్యం కొనుగోళ్లను సజావుగా నిర్వహించాలి



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** ధాన్యం కొనుగోళ్లు సజావుగా నిర్వయించాలని జనగామ జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ ఆదేశించారు. మంగళవారం స్టేష న్ఘనపూర్, చిల్పూర్ మండలాల్లోన్ని మల్కాపూర్ ఐకెపి కేంద్రాన్ని ఆకస్మి కంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ మాట్లా డుతూ రిజిస్టర్‌లను తనిఖీ చేసి ఎప్పటిక ప్పుడు కొనుగోళ్ల వివరాలు సక్రమంగా నమోదు చేయాలని, వాటిని సరైన విధంగా నిర్వయించాలని కేంద్ర నిర్వాహకులకు సూచించారు. అలాగే కేంద్రంలో రైతులు ఆరబోసిన ధాన్యం తేమ శాతం, టోకెన్లు, గన్నీ బ్యాగులు, గురించి ఆరా తీశారు. టార్పిలిన్లు అందుబాటులో ఉన్నాయా..లేవా అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ధాన్యాన్ని ఎక్కువ రోజులు నిల్వ చేయకుండా తేమ శాతం చూసి మిల్లులకు తరలించాలని ఆదేశించారు. ఈ తనిఖీల్లో పలువురు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మనో సంకల్పం ముందు వైకల్యం అవరోధం కాదు

కలెక్టర్ పి ప్రావిణ్య




**ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి :** మనో సంకల్పం ముందు వైకల్యం అవరోధం కాదని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు.అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్స వాన్ని పురస్కరించుకొని మంగళవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భవన్ లో జిల్లా మహిళలు పిల్లలు దివ్యాం గులు, వయో వృద్ధుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి అధ్యక్ష తన జరిగింది. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఈ సంవత్సరం థీమ్ ( సమిష్టి, స్థిరమైన భవి ష్యత్తు కోసం వైకల్యాలు ఉన్న వైకల్యాలు ఉన్న వ్యక్తుల నాయకత్వాన్ని విస్తరించడం) ను ఉద్దేశించి మాట్లాడుతూ వైకల్యం ఉన్నదని బాధ పడుతూ కూర్చోక భవిష్యత్ పై దృష్టి సారించి జీవితాన్ని మలచుకోవాలని, వైకల్యం ఉండి ఉన్న స్థితి నుండి అత్యున్నత స్థితికి ఎదిగిన వారి జీవితా లను ఆదర్శంగా చేసుకొని భవిష్యత్ దిశగా పయనించా లని అన్నారు. దివ్యాంగులై జీవితంలో ఎదిగిన వారు మరో పది మందికి ఆదర్శంగా నిలవాలని, ఆ పది మంది మరో కొంతమందికి ఆదర్శమై సంఘటిత శక్తి ఎదగాలని ఆకాంక్షించారు, ఉన్నత విద్యను అభ్యసించిన వారు, ఉపాధి రంగాల్లో రాణించాలనుకునేవారు ఓబీఎంఎస్ ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకునే వారు పోర్టల్ లో అప్లై చేసుకోవాలని, ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగం పొందాలనుకునే వారు ఉపాధి శిక్షణ అధికారి పోర్టల్ లో సంప్రదించాలని, అర్హులైన మహిళా దివ్యాంగులు మహిళా శక్తి పథకాల ద్వారా రాణించాలని అన్నారు.అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగుల సౌకర్యార్థం ప్రతి ప్రభుత్వ కార్యాలయంకు వచ్చినప్పుడు వారికి ర్యాంపు సౌకర్యం కల్పించాలని అట్టి నిబంధనలు ఇదివరకే అన్ని శాఖలకు పంపించామని వాటి అమలుకు మళ్ళీ సూచన చేస్తామని అన్నారు. జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి మాట్లా డుతూ ప్రి,పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు, స్వయం ఉపాధి పథకాలు, వివాహ ప్రోత్సాహక బహుమతి,తెలం గాణ దివ్యాంగుల సహకార సంస్థ , దివ్యాంగుల ఉపాధి అవకాశాలు గురించి వివరించారు. తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కమిషన్ సభ్యులు సర్దార్ దర్శన్ సింగ్ మాట్లా డుతూ దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పథకాల అమలు గురించి కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా బన్ను, మల్లికాంబ, స్పందన,అతిథి, వికాస్,లిటిల్ ఫ్లవర్స్ సంస్థల చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం ఇటీ వల జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన క్రీడలలో గెలుపొందిన దివ్యాంగులకు జిల్లా కలెక్టర్ బహుమతి ప్రదానోత్సవం చేసారు. కార్యక్రమంలో ఆర్డీఓ ఝాన్సీ లక్ష్మి బాయి, డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య, డిఆర్డీఓ ఎం శ్రీనివాస్, ఏపిడి శ్రీనివాస రావు, అసురాగ్ హెల్పింగ్ సొసైటీ అధ్యక్షురాలు కే అనితారెడ్డి, ప్రముఖ కవి, విద్యా ఫౌండేషన్ చైర్మన్ బిల్ల మహేందర్, డాక్టర్ వెంకట్ రాం రెడ్డి, సిడిపివోలు విశ్వజ, స్వరూప, స్వాతి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు ,కార్యాలయ సూపరింటెండెంట్ జి లక్ష్మి కాంత్ రెడ్డి, ఎఫ్ఆర్వో రవి కృష్ణ , ఇన్చార్జి డిసిపివో ఎస్ ప్రవీణ్ కుమార్, కళ్యాణి, సుమలత, అరుణ, స్వర్ణలత, దివ్యాంగుల జిల్లా కమిటీ బాధ్యులు డి శ్రీనివాస్, ధనుం జయ్, కుంట రాజు, సంతోష్ రెడ్డి, సురేష్, అరుణ్ కుమార్, వనిత జ్యోతి తదితరులు పాల్గొన్నారు

## నిరుపేద దివ్యాంగులకు ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తాం



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** దివ్యాం గులు దైవ సమానులని అంగవైకల్యం శరీరానికే కానీ మనసుకు కాదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారా యణ రావు అన్నారు. జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐడిఓసి కార్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ దివ్యాం గుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అంగవైకల్యం శరీరానికే కానీ మనసుకు కాదని, దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన హామీ ప్రకారం త్వర లోనే దివ్యాంగుల పింఛన్ పెంచడం జరుగుతుందని అన్నారు. నిరుపేదలైన దివ్యాంగులకు ఇందిరమ్మ ఇండ్లలో అవకాశం కల్పించి ఐదు లక్షలతో గృహం నిర్మించి అందజేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం దివ్యాం గుల సంక్షేమానికి కట్టుబడి ఉందని వారి సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని అన్నారు. దివ్యాంగులకు రవాణా సౌకర్యం ఏర్పాటు చేస్తామని వారి సమస్యలను పరిష్క రించి ప్రభుత్వ నుండి వారికి రావలసిన ప్రతి సంక్షేమ పథకాన్ని అందజేసి అన్ని విధాల ఆదుకుంటామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, వికలాంగులకు ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను పారదర్శకంగా అందజేస్తామని దానికి సంబంధించిన లిస్టు అందజేయాలని అన్నారు. దివ్యాం గులకు రావలసిన ప్రభుత్వ పథకాలను అందజేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. దివ్యాంగ దినోత్సవ సందర్భంగా దివ్యాంగ క్రీడలు ఏర్పాటు చేసి విజేతలుగా నిలిచిన వారికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కలెక్టర్ చేతుల మీదుగా మెమొంటో, షీల్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి డిడబ్ల్యుఓ చిన్నయ్య, కాంగ్రెస్ జిల్లా నాయకులు బుర్ర కొమురయ్య, అప్పం కిషన్, కౌన్సిలర్లు ముంజల రవీందర్, దాట్ల శ్రీనివాస్, చల్ల రేణుక దివ్యాంగుల సంక్షేమ శాఖ జిల్లా అధ్యక్షుడు, హెచ్ఎంఆర్డిఎస్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు కంకల రజిత, సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## సివిల్స్‌లో ఆలిండియా మొదటి ర్యాంకర్ దివ్యంగురాలే

కలెక్టర్ రాహుల్ రాజ్



**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి:** దివ్యాంగులం దరూ ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలని సివిల్స్ లో ఆలిండియా మొదటి ర్యాంకర్ దివ్యాంగు రాలేనని దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని మెదక్ జిల్లా కలె క్టర్ రాహుల్ రాజ్ స్పష్టం చేశారు. మంగళ వారం జిల్లా కేంద్రంలోని మెదక్ స్టేడియంలో మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి అడిషనల్ ఎస్పీ మహేందర్, జిల్లా సివిల్ కోర్టు జడ్జి జితేందర్, అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీవో రమా దేవి డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, డిడబ్ల్యు స్వరూప, డిపిఆర్ఓ రామచంద్ర రాజు తో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని, జ్యోతి ప్రజ్వ లన గావించి వేడుకలను ప్రారంభించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అందరూ కలిసి మెలిసి ఉంటూ వైకల్యాన్ని పారద్రోలాలి అనే థీమ్ తో ఈ 2024 అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని జరుపుకుంటున్న సందర్భంగా అందరికి శుభాకాం క్షలు తెలియజేశారు. దివ్యాంగులుగా పుట్టడం లోపం కాదు.. అదృష్టమన్నారు. దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం వైకల్య లక్షణాలు 5 నుంచి 21 కి పెంపు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా దివ్యాంగుల అధ్యక్షులు అశోక్, ప్రధాన కార్యదర్శి దేవయ్య, ఉపాధ్యక్షులు నజీర్ హుస్సేన్, నర్సాపూర్ దివ్యాంగుల యూనియన్ ఇంచార్జ్ శ్రీకాంత్ సంబంధిత దివ్యాంగుల సంక్షేమ శాఖ ఉద్యోగులు, అంగన్ వాడి టీచర్స్ సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## అవినీతిని తరిమేద్దాం

కలెక్టర్ సత్యశారద



**ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి :** అవినీతిని తరిమేద్దాం దేశాభ్యుదయానికి పునాదులు వేద్దామని, ఎవరైనా లంచం అడిగితే ఇవ్వకండని, ఏ ప్రభుత్వ ఉద్యోగి అయినా మీ పని చేయుటకు లంచం అడిగితే ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064 సంప్రదించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. మంగళ వారం ఏసీబీ వారోత్సవాల్లో భాగంగా కరపత్రము, పోస్టర్‌లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ అవినీతి రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ అవినీతి నిరోధక శాఖకు సహకరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏసీబీ వరంగల్ రేంజ్ డిఎస్పీ సాంబయ్య, రాజు పాల్గొన్నారు.

## సిఎం కప్‌ను విజయ-వంతం చేయాలి




**ప్రజాపక్షం/కమలాపూర్:** విద్యార్థిని, విద్యార్థులు సిఎం కప్ ను విజయవంతం చేయాలని ఎంపిడివో గుండె బాబు పేర్కొన్నారు. మంగళవారం కమలాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు అధ్యక్షతన మండల, గ్రామ స్థాయిలో సిఎం కప్ నిర్వహణ గురించి ఎంపిడివో కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎంపిడివో మాట్లాడుతూ.... సిఎం కప్ నిర్వహణలో పెద్ద ఎత్తున పాల్గొనాలని, క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి ఎంతగానో తోడ్పడుతాయని అన్నారు. ఈ సమావేశంలో తహశీల్దార్, పోలీస్ ఎస్‌హెచ్ఓ, ఎంపివో, ఎంఈవో లు పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలి



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడలలో రాణించాలని జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ప్రమోద్ కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల జఫర్‌గడ్‌లో ప్రజాపాలన వియోత్సవాలలో భాగంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. విద్యార్థులకు కబడ్డి, క్రికెట్, వాలీబాల్, క్యారంబోర్డ్, చెస్, స్కిప్పింగ్ తదితర ఆటలను ఆడించడం జరిగింది. క్రీడలలో గెలుపొందిన విజేతలకు కళాశాల ప్రిన్సిపల్ ప్రమోద్‌కుమార్ బహుమతి ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/హసన్‌పర్తి :** గ్రేటర్ మునిసిపల్ కార్పొరేషన్ 65 వ డివిజన్ ఎల్లాపూర్ గ్రామంలో మంగళవారం మార్నింగ్ వాక్ లో గ్రామాన్ని కాంగ్రెస్ నాయకులు సందర్శించి పలు సమస్యలు గుర్తించి అర్హులు అయిన గోలి విద్యారెడ్డి, నల్లాల రమ లకు వర్ధన్నపేట ఎంఎల్‌ఎ, విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు నేదునూరి సునీల్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పథకాలను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నేదునూరి సునీల్‌తో పాటు హనుమకొండ జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎర్ర ప్రకాష్, మాజీ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు భాష బోయిన కుమారస్వామి, సీనియర్ నాయకులు గంగిళ్ళ మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే అభివృద్ధి పనులు పరిశీలన




**ప్రజాపక్షం/కాజీపేట:** రైల్వే అభివృద్ధి పనులను పరిశీలించిన దక్షిణమధ్య రైల్వే డిఆర్ఎం.మంగళవారం అమృత్ భారత్ పథకంలో భాగంగా కాజీపేట రైల్వే జంక్షన్ పరిధిలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను దక్షిణమధ్య రైల్వే డివిజనల్ మేనేజర్ భర్తేష్ కుమార్ జైన్ పరిశీలించారు. సికింద్రాబాద్ నుంచి ప్రత్యేక రైలులో సంబంధిత అధికారులతో కలిసివచ్చి పనులను పరిశీలించారు. ఈసందర్భంగా పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈకార్యక్రమలంలో స్టేషన్ మైనేజర్ అగ్గి రవిందర్,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరించాలి



**ప్రజాపక్షం/నర్సాపూర్:** కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించాలని బిజెపి జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ అన్నారు. మంగళవారం కాంగ్రెస్ ప్ర భుత్వం ఏడాది కాలంగా ప్రజలకు చేస్తున్న మోసాలను వివరించేందుకు బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం సాయి కృష్ణ కళ్యాణ మండపంలో నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు నడుస్తున్న బాటలోనే ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నడుస్తున్నారన్నారు. ఆరు అబద్దాలతో 66 మోసాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను నిలువునా మోసం చేస్తుందన్నారు. ఇచ్చిన 6 గ్యారంటీలలో ఎ ఒక్క గ్యారెంటీ ని కూడా సక్రమంగా అమలుపరచడం లేదన్నారు. ఎన్నికల సమయంలో యువతీల వివాహాలకు తులం బంగారం పెడతామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయకుండా యువతను మోసం చేశారన్నారు. నర్సాపూర్ లో జరిగిన ఎన్నికల బహిరంగ సభలో మెదక్ జోన్ ను చార్మినార్ జోన్ లో కలుపుతానని స్వయానా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి ఇచ్చిన హామీని నేటి వరకు అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామపంచాయతీపై కాషాయం జెండా ఎగరవేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీధర్ యాదవ్, రాష్ట్ర నాయకులు వాల్దాస్ మల్లేష్ గౌడ్, రఘువీరారెడ్డి, ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ గౌడ్, కౌన్సిలర్లు బుచ్చేష్ యాదవ్, రాజేందర్, సంఘసాని సురేష్, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వర్గీకరణకు అడ్డొస్తే సహించేది లేదు



**ప్రజాపక్షం/మహాదేవపూర్:** ఎస్సీ వర్గీకరణకు ఎవరు అడ్డొచ్చిన సహించేది లేదని ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపెల్లి సురేష్ పేర్కొన్నారు.మంగళవారం మండల కేంద్రంలో ఎమ్మార్పిఎస్ నాయకుల ఆధ్వర్యంలో వర్గీకరణ వ్యతిరేకుల దిష్టి బొమ్మ శవయాత్ర నిర్వహించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా బెల్లంపెల్లి సురేష్ మాట్లాడుతూ వర్గీకరణను అడ్డుకునే ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని,మా నాయకుడు మందకృష్ణ మాదిగపై అనుచిత వ్యాఖ్యలు సహంచేది లేదని అన్నారు.వర్గీకరణను అడ్డుకుని తమ పబ్బం గడుపుకోవడానికి కొందరు ప్రయత్నం చేస్తున్నారని వారి మాటలునమ్మి మోసపోవద్దని అన్నారు.అంబేద్కర్ సామాజిక న్యాయ స్పూర్తిని ముందుకు నడిపేది మాదిగలే అన్నారు.వర్గీకరణ పోరాటం ముందుకు సాగకుండా అడ్డుపడుతున్నది మాలల్లోని స్వార్థపరులే అన్నారు.58 కులాల మద్దతు ఉందని ఎలాంటి పరిస్థితుల్లోనైనా వర్గీకరణసాధించి తీరుతామని అన్నారు.అనంతరం నాయకులు తూడిచెర్ల దుర్గయ్య,జిల్లేల నాగరాజు,సారయ్య మాట్లాడుతూ వర్గీకరణద్వారా సమన్యాయం జరుగుతుందని స్వార్థం కోసం పార్టీలు మారుతూ ఇన్నిరోజులు మాలలకు ఏం న్యాయం చేసావని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ మండల యువసేన అధ్యక్షుడు మంథనిరవితేజ,ఉపాధ్యక్షుడు కొయ్యల భాస్కర్,ప్రధాన కార్యదర్శి లింగాల నిఖిల్,నాయకులు లింగాల సాగర్,పేట దేవేందర్, అంబాల దుర్గాప్రసాద్,వెకటేష్,మంద బానేష్, సుశాంత రాము, జాషువా,సదానందం,తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్ పోతే..సి.ఇ. ఐ.ఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయండి



**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** సెల్ ఫోన్ యజమానులు తమ ఫోన్ పోగొట్టుకుంటే చింతించవద్దని... తక్షణమే సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్ లో ఫిర్యాదు ఇవ్వాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో సెల్ ఫోన్ యజమానులు పోగొట్టుకున్న సెల్ ఫోన్ల స్వాధీనంకు సంబందించి హనుమకొండ పోలీసుల ఆధ్వర్యంలో సెల్ ఫోన్ రికవరీ మేళా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోగొట్టుకున్న సెల్ ఫోన్ల ఆచూకీ కనుగొని పోలీస్ స్వాధీనం చేసుకున్న సెల్ ఫోన్ల ను వరంగల్ పోలీస్ కమిషనర్ చేతులమీదుగా సెల్ ఫోన్ యజమానులకు అందజేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ దొంగతనం కాని పోగొట్టుకున్న సెల్ ఫోన్ల ఆచూకీ సిసిఎస్ తో పాటు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని. వరంగల్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సెల్ ఫోన్ దొంగతనాల నుండి విముక్తి కల్పించడానికై డిపార్ట్మెంట్ ఆఫ్ టెలీకమ్యూనికేషన్ సి.ఇ.ఈ.ఆర్ పోర్టల్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, ఈ పోర్టల్ ద్వారా మంచి ఫలితాలు రాబట్టడం జరుగుతుందన్నారు. ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే సి.ఇ.ఐ. ఆర్ పోర్టల్ (https://www.ceir.gov.in) నందు బ్లాక్ చేసి, సంబందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా హనుమకొండ ఏసీపీ, ఇన్స్ స్పెక్టర్ సతీష్, హోమ్ గార్డ్ అశోక్ లను పోలీస్ కమిషనర్ అభినందించారు.

## ఆర్టిఐ కమిషనర్లను ఏర్పాటు చేయాలి



**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా మాదగోని సత్యం నియమిస్తున్నట్లు సమాచార హక్కు చట్టం సాధన కమిటి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్, రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు సూర స్రవంతి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాదగోని సత్యం మాట్లాడుతూ సమాచార హక్కుచట్టం కమిషనర్లను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆర్టిఐ కమిషనర్ ఆఫీస్ లో కమిషనర్లు లేక వేల దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయి అని అన్నారు. కావున ప్రభుత్వం వెంటనే ఆర్టిఐ కమిషనర్లను నియమించాలి అని అన్నారు. తెలంగాణ లో వివిధ రకాల ప్రభుత్వ కార్యాలయలలో ఎన్నో ఆర్టీఐ దరఖాస్తులకు సరైన సమాధానాలు ఇవ్వకుండా ఆర్టీఐ కార్యకర్తలకు అధికారులు స్పందించక నిర్లక్ష్యం చేస్తూ దరఖాస్తులు వేలల్లో పెండింగ్ లో ఉన్నాయి అని అన్నారు. ఆర్టీఐ దరఖాస్తులకు స్పందించి తక్షణమే పరిష్కారం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, తెలంగాణ మహిళా కార్యనిర్వహక అధ్యక్షురాలు జి.ప్రియ రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్, యాదగిరి ముదిరాజ్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన..విజయోత్సవ ర్యాలీ



**ప్రజాపక్షం/గజ్వేల్:** ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా మంగళవారం మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త, కమిషనర్ నర్సయ్య కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన వివిధ ప్రజా సంక్షేమ పథకాలపై ప్రజలను చైతన్యం చేశారు. అనంతరం మున్సిపల్ ఆధ్వర్యంలో ఉత్తమ పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం చేశారు. వారికి వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించి ఉచిత వైద్య సేవలు, మందులు పంపిణీ చేశారు. అలాగే సామూహిక భోజన కార్యక్రమాలు చేపట్టగా, ఈ కార్యక్రమాల్లో వైస్ చైర్మన్ జకీయోద్దీన్, మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, మున్సిపల్ కౌన్సిలర్లు గోపాల్ రెడ్డి, రహీం, మాజీ కౌన్సిలర్లు సుభాష్ చంద్రబోస్, కోఅప్షన్ సభ్యులు గంగిశెట్టి రాజు, ఏఎంసీ డైరెక్టర్లు కరుణాకర్ రెడ్డి, యాదగిరి, డాక్టర్ వహీద్, నర్సింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంకితభావంతో పనిచేసేవారికి గుర్తింపు




**ప్రజాపక్షం/పాపన్నపేట:** విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేసేవారికి ఎప్పుడు గుర్తింపు ఉంటుందని,ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన టీచర్ తీగల నర్సింలు సేవలు అభినందనీయమని ఆందోల్ ఎంఈఓ కృష్ణ, మండల మాజీ ఎంఈఓ లు పాతూరి శంకర్, టి.నర్సింలు లు కొనియాడారు. పీఆర్‌టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఏడుపాయల శ్రీనివాస నిలయంలో పాపన్నపేట మండల యూసఫ్ పేట గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు తీగల నర్సింలు ఉద్యోగ విరమణ అభినందన సభ జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా ఆందోల్ ఎంఈఓ కృష్ణ, మండల మాజీ ఎంఈఓ లు పాతూరి శంకర్, టి.నర్సింలు, మెదక్ జిల్లా పీఆర్‌టీయూ అధ్యక్షులు సుంకరి క్రిష్ణ, మాజీ అధ్యక్షులు టి.రాందాస్, సత్యనారాయణ రెడ్డి, మండల పీఆర్‌టీయూ అధ్యక్షుడు ఎండి అమీరొద్దీన్, సీనియర్ రాష్ట్ర నాయకులు ఆకులపల్లి దుర్గయ్య, శంకర్ రావు, తదితరులు ప్రసంగించారు.ఉపాద్యాయులు నర్సింలు మండలంలో సుదీర్ఘంగా, కంగ్టి, వట్‌పల్లి మండలాల్లో విధులు నిర్వహించి పలువురి మన్ననలు పొందారని గుర్తు చేశారు. ఉద్యోగులకు పదవీ విరమణ సహజమన్నారు. నిబద్ధత, నిజాయితీకి టీచర్ నర్సింలు నిదర్శనమన్నారు. పదవీ విరమణ పొందిన నర్సింలు ఉపాధ్యాయులు తదితరులు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

## ఆశా వర్కర్లకు కనీస వేతనం అమలు చేయాలి

ప్రజాపక్షం/జగదేవ్‌పూర్: జగదేవ్‌పూర్, తిగుల్ పిహెచ్‌సి పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఆశ వర్కర్లకు కనీస వేతనం అమలు చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మరారిక్రిష్ణ మూర్తి డిమాండ్ జేశారు మంగళవారం జగదేవ్‌పూర్, తిగుల్ మెడికల్ అధికారులకు వినతి పత్రం అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆశ వర్కర్లకు రూ. 18 వేల జీతం అందజేయాలని,ఆవర్కర్లకు పని వత్తిడి తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ల సంఘం నాయకులు మాధవి, కవిత, నిర్మల, అనురాధ, పద్మావతి, ఉమారాణి, బాలమణి, కవిత, ప్రియాంక, మమత, సంతోష, వసంత, దతితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన దినోత్సవ ర్యాలీ



ప్రజాపక్షం/హుస్నాబాద్: తెలంగాణలో కాంగ్రేస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచిన సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల నుగూర్చి హుస్నాబాద్ పట్టణంలో ప్రత్యేకాధికారి అధ్వర్యంలో పురపాల సంఘం పురపాలక సంఘం నుండి గాంధీ చౌరస్తా వరకు పాలకవర్గం,సిబ్బంది, విద్యార్థులతో కలిసి విజయోత్సవ భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పలు సంస్కృతిక కార్యక్రమాలను చేపట్టారు. అనంతరం వైద్యశిబిరాన్ని ఏర్పటు చేసి ఉచిత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిర మహిళ శక్తి సంఘాలకు కోటి రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అకుల రజిత వెంకన్న, జిల్లా గ్రంధాలయ సంఘ చైర్మెన్ కేదం లింగమూర్తి, సహకారసంఘం చైర్మెన్ బి. శివయ్య, కమీషనర్, మల్లికార్జున్, కౌన్సిలర్లు, సిబ్బంది, విద్యార్థులు పాల్గోన్నారు.

## అపార్ నమోదు విద్యార్థికి కీలకం



ప్రజాపక్షం/కొహెడ: అపార్ నమోదు విద్యార్థికి కీలకమైందని కొహెడ మండల విద్యాధికారి ఆర్ పద్మయ్య అన్నారు. సిద్దిపేట జిల్లా కొహెడ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మండల విద్యాధికారి ఆధ్వర్యంలో అపార్ పై కొహెడ మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండవ తరగతి నుండి 12వ తరగతి వరకు చదువుకునే విద్యార్థులు తప్పకుండా అపార్ ఐడిని నమోదు చేసుకోవాలన్నారు.అపార్ ఐడి విద్యార్థులకు విద్యా సౌలభ్యాన్ని పెంపొందించడం, విద్యార్థుల కదలికలను సులభతరం చేయడం, విద్యార్థులు తమకు నచ్చిన అభ్యాస విజయాలను గుర్తించడం, ధృవీకరించడం విద్యార్థుల పురోగతిని ట్రాక్ చేయడం, అకడమిక్ రికార్డులను క్రమబద్ధీకరించడం ద్వారా విద్యలో జవాబుదారీతనం, పారదర్శకతను అపార్ నిర్ధారిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ, ప్రైవేటు ప్రధానోపాధ్యాయులు, ఎంఆర్‌సి సిబ్బంది, ధర్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ మృతి

### ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరామర్శ



ప్రజాపక్షం/రఘునాథపల్లి: మండలంలోని ఖిలాషాపురం గ్రామానికి చెందిన రఘునాథపల్లి, లింగాలఘణపురం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, జనగామ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ గాదె రమేష్ మంగళవారం తెల్లవారు జామున ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గుండెపోటుతో మృతిచెందడం జరిగింది. ఆయన మరణవార్త తెలుసుకున్న స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వెంటనే ఖిలాషాపురంలోని గాదె రమేష్ స్వగృహానికి చేరుకుని మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పరామర్శించిన వారిలో జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, జనగామ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మాసాన్‌పల్లి లింగాజి, చెంచారపు బుచ్చిరెడ్డి, మేకల నరేందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి కావటి భాస్కర్ యాదవ్, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులున్నారు.

## వేరుశనగలో మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలి...

### ✻ సిద్దిపేట అర్బన్ మండల వ్యవసాయ అధికారి శ్రీనాథ్



ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్: యాసంగిలో వేరుశనగ సాగుచేయడం రైతులకు లాభదాయకమని,మేలైన యాజమాన్య పద్ధతులు పాటించడం వలన రైతులు మంచి దిగుబడులు పొందవచ్చని సిద్దిపేట అర్బన్ మండల వ్యవసాయ అధికారి శ్రీనాథ్ అన్నారు. మంగళవారం సిద్దిపేట అర్బన్ మండలంలోని మందపల్లి గ్రామంలో వేరుశనగ పంట సాగు చేస్తున్న రైతు వీరన్నపేట జైపాల్‌రెడ్డి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి సలహాలు,సూచనలు చేశారు. ఈ సందర్భంగా శ్రీనాథ్ మాట్లాడుతూ వేరుశనగ విత్తనాలను నవంబర్ నెల చివరి వారంలోపు విత్తుకోవడం వలన మంచి దిగుబడిని పొందేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. వేరుశనగ పంట సాగుకు ఇసుకతో కూడిన గరప నేలలు లేదా నీరు త్వరగా ఇంకే ఎర్ర చల్కా నేలలు అనుకూలమైనవని,బంకమన్ను కలిగిన నల్లరేగడి నేలలు పనికిరావని అన్నారు. విత్తే ముందు నేలను మెత్తగా దుక్కి చేసి చదును చేసుకోవాలని,యాసంగి సాగుకు 80కిలోల విత్తనాలు ఎకరాకు అవసరమవుతాయన్నారు. తెగుళ్ల నివారణకు విత్తన శుద్ధి చేసుకోవాలని,సాధ్యమైనంతవరకు కలుపు మొక్కలను అంతర కృషి ద్వారా నివారించాలని తెలిపారు.

## ఇథనాల్ ఫ్యాక్టరీని రద్దు చేయాలి..

### అఖిలపక్షం డిమాండ్



ప్రజాపక్షం/బెజ్జంకి: మండల పరిధిలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీని తక్షనమే రద్దు చేయాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు.మంగళవారం మండల కేంద్రంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామాల్లో గ్రామ సభలు ఏర్పాటు చేయకుండ ఫ్యాక్టరీ యాజామాన్యం దొడ్డి దారిన అనుతులను పొంది కంపెనీ నిర్మాణ పనులను ప్రారంభించారని అన్నారు.కంపెనీ నిర్మాణం వలన గ్రామాల్లోని ప్రజలు తీవ్ర ఇబ్బందు పడుతున్నారని ఫ్యాక్టరీ నుండి వెలువడే వ్యర్థలతో ప్రజలు రోగాల భారిన పడే అవకాశాలు ఉన్నాయని అన్నారు.సంబంధిత అధికారులు తక్షనమే ఫ్యాక్టరీ నిర్మాణ పనులను రద్దు చేయాలని అఖిలపక్షాన డిమాండ్ చేవారు.లేని యెడల ప్రజలతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోతిరెడ్డి వెంకట రెడ్డి,మండల కార్యదర్శి బోనగిరి రూపేష్,సిపిఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్,బీజేపి మండల అధ్యక్షులు కొలిపాక రాజు,బీఎస్పీ మండల అధ్యక్షులు సావనపల్లి రాజు,బీఆర్ఎస్ నాయకులు లింగాల లక్ష్మణ్,నాయకులు సంగెం మధు,బొమ్మిడి సాయి,బోనగిరి లింగం,తూముల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా విజయోత్సవాలలో ఉపాధ్యాయులు భాగస్వాములే

### నూతన పిఆర్‌సి వెంటనే ప్రకటించాలి

### టిఆర్టిఎఫ్ జిల్లా అధ్యక్షులు ప్రణీద్ కుమార్



ప్రజాపక్షం/వెల్దుర్తి: తెలంగాణ రాష్ట్ర రెండవ పిఆర్సిని ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల లో భాగంగా వెంటనే ప్రకటించి అమలు పరచాలని, టిఆర్టిఎఫ్ జిల్లా అధ్యక్షులు ప్రణీద్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం వెల్దుర్తి మండలం లోని సభ్యత్వ నమోదులో జిల్లా అధ్యక్షులు ప్రణీద్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.ఐలయ్య పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు పెన్షనర్లు, కూడా భాగస్వాములే అని, వారి భాగస్వామ్యంతోనే ప్రభుత్వం విజయాలు సాధిస్తుందని విజయ ఫలాలను ఉద్యోగులకు కూడా అందించాలని కోరారు. పెండింగ్లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే ప్రకటించాలని కోరారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. 317 జీవో మేరకు స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు అందరికీ స్థానిక జిల్లాలకు పంపించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని తదనుగుణమైన ఉత్తర్వులు విడుదల చేయాలని కోరారు. మధ్యాహ్నం భోజనం నిర్వహణలో ఉపాధ్యాయుల పాత్ర తగ్గించి ప్రత్యేకమైన వ్యవస్థను ఏర్పాటు చేసి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించుటకు చర్యలు చేపట్టాలని కోరారు. విద్యా రంగ సంస్కరణలపై ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాలతో, విద్యారంగ నిపుణులతో చర్చించి విద్యార్థులకు శ్రేయస్సు కల్గించే నిర్ణయాన్ని అమలు పరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి ఎం.పరశురాం, బి.మల్లేశం, జిల్లా కార్యదర్శి బి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉచ్చులు బిగిస్తే కఠిన చర్యలు



ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: జిల్లాలోని అడవుల్లో వన్య ప్రాణుల కోసం, పంట పొలాల రక్షణ నెపంతో పంట చుట్టూ విద్యుత్తు వైర్లు అమర్చితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే హెచ్చరించారు. మంగళవారం విద్యుత్ ఉచ్చులు, ప్రమాదాలపై ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ ఉచ్చుల వల్ల మనుషులకు జంతువులకు ప్రమాదాలు సంభవిస్తున్నాయని పేర్కొన్నారు. కొందరు వ్యక్తులు తమ పంట పొలాలకు రక్షణ నిమిత్తం, మరి కొంత మంది వన్యప్రాణులను వేటాడుట కొరకు కరెంట్ తీగలను ఉచ్చులుగా అమరుస్తున్నారని, దీంతో గతంలో కాటారం అటవీ ప్రాంతంలో గ్రేహౌండ్స్ బలగాలు కూంబింగ్ నిర్వహిస్తుండగా గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ ఆడె ప్రవీణ్ చనిపోయారని, 4 రోజుల క్రితం భూపాలపల్లి మండలం నేరేడుపల్లి గ్రామ శివారులో తన వ్యవసాయ భూమి వద్దకు వెళుతుండగా అడవి పందుల కోసం పెట్టిన విద్యుత్ తీగల వల్ల అదే గ్రామానికి చెందిన మేకల రవి చనిపోయారని, జిల్లాలో ఇటువంటి ఘటనలు జరిగిన నేపథ్యంలో రైతులు పంట రక్షణ కొరకు తమ పొలాల వద్ద కరెంట్ తీగలు పెట్టకూడదని, దీని కొరకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని తెలియచేసారు. ఇక మీదట ఎవరైనా విద్యుత్ తీగలు అమర్చితే, ఉపేక్షించేది లేదని, నింధితులపై కేసులు నమోదు చేయడంతో పాటు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ కిరణ్ ఖరే హెచ్చరించారు. ఎవరైనా కరెంటు వైర్లతో ఉచ్చులు అమర్చితే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ కోరారు.

## ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలుచేయాలి



ప్రజాపక్షం/తరిగొప్పుల: గొల్లకురుమలకు కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలుచేయాలని గొర్రెల మేకల పెంపక దారుల సంఘం జిల్లా కమిటి సభ్యుడు ఆవుల ప్రభాకర్ అన్నారు. మంగళవారం పార్టీ జిల్లా కమిటి పిలుపుమేరకు మండల తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టిన అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ గొల్లకురుమల సమస్యలను పరిష్కరించాలన్నారు. గొల్ల కురుమలకు, గొర్రెలకు ప్రమాద బీమా పథకం, ప్రమాదవశాత్తు చనిపోయిన గొర్రెల కాపర్లకు రూ.10లక్షలు ఎక్స్‌గ్రేసియా, గొర్రెలు ప్రమాదవశాత్తు చనిపోతే ఒక్కదానికి రూ.10వేల ఇన్స్‌రెన్స్ చెల్లిస్తామని, 50 సంవత్సరాలు దాటిన గొల్ల కురుమలందరికి నెలకు రూ.5వేల పెన్షన్‌తోసహా ఇతర హామీలను నెరవేర్చాలన్నారు. లేదంటే ఈనెల 9న ప్రజాభవన్ ముట్టడికి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు భారీ ఎత్తున కదిలిరావాలని, ఇచ్చిన హామీలను అమలుపరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పార్టీలకు అతీతంగా ప్రజాభవన్ ముట్టడిని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సహపోదారుల సంఘం అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్, నాయకులు గొలుసుల సారయ్య, బత్తుల వెంకటేష్, మేకల ఇస్తారి, బొమ్మెన సంపత్, బాలయ్య, శేఖర్ పాల్గొన్నారు.

## కాసోజు శ్రీకాంత్‌చారి వర్ధంతి



ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంకోసం ఆత్మబలిదానం చేసుకున్న కాసోజు శ్రీకాంత్‌చారి పేరును జనగామ జిల్లాకు పెట్టాలని జిల్లా విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ మాతృసంఘం జిల్లా అధ్యక్షులు నారోజు రామేశ్వరాచారి కోరారు. మంగళవారం కాసోజు శ్రీకాంత్‌చారి 15వ వర్ధంతి సభ స్థానిక స్వర్ణకార బజార్లో విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామేశ్వరా చారి పాల్గొని మాట్లాడుతూ శ్రీకాంత్‌చారి తెలంగాణ ప్రజల గుండెల్లో ఉంటారన్నారు. జనగామకు శ్రీకాంత్‌చారి పేరు పెట్టాలని కోరారు. ట్యాంక్‌బండ్‌పైన శ్రీకాంత్‌చారి విగ్రహం పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షులు ఆకోజు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి పొన్నోజు రతన్‌కుమార్, ఉపాధ్యక్షులు మారోజు ఆనంద్, జక్కోజు శ్రీనివాస్, వలబోజు సత్యనారాయణ, మూర్తిగారి రాఘవచారి, వలబోజు చక్రపాణి, నగేష్, రత్నం, గోపి, కిరణ్, సురేందర్, రాజు, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



## బిసి సంక్షేమ సంఘం మండల మహిళా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల నియామకం

**ప్రజాపక్షం/ నర్సంపేట :** బీసీ సంక్షేమ సంఘం చెన్నారావుపేట మండల మహిళ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా బండి విజయ, కారుపోతుల శ్రీదేవిలను ఎన్నిక చేసినట్లు బీసీ సంఘం జిల్లా నాయకులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ తెలిపారు. నర్సంపేట పట్టణంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారికి నియామక పత్రాలను మంగళవారం అందించారు. ఈ సందర్భంగా బండి విజయ మాట్లాడుతూ బీసీ కులాల అభ్యున్నతి కోసం అదేవిధంగా బీసీ మహిళల కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. మా నియామకానికి సహకరించిన బీసీ నాయకులందరికీ పేరుపేరునా హృదయపూర్వక అభినందనలు తెలియజేయడం జరుగుతోందనిఅన్నారు.

## టిఎస్‌యుటిఎఫ్ మండల శాఖ నూతన కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/దేవరుప్పుల :** టిఎస్‌యుటిఎఫ్ మండల శాఖ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మంగళవారం టిఎస్‌యుటిఎఫ్ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు పి.చంద్రశేఖర రావు ముఖ్య అతిథిగా హాజరవడం జరిగింది. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా జి.కృష్ణ వ్యవహరించారు. నూతన కమిటీ అధ్యక్షులుగా డి గోవర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పి.అనిల్‌కుమార్, ఉపాధ్యక్షులుగా ఆర్.రాజేంద్రప్రసాద్, జి.నిరంజని, కోశాధికారిగా ఆర్.సుర్జీత్, కార్యదర్శులుగా ఇ రమేష్, సి.హెచ్.జ్యోతి, జె.జ్ఞానానందకీర్తి, ఎం హరీష్ బాబు, వి.ఎల్లయ్య, జిల్లా కౌన్సిలర్లుగా ఆర్ సురేష్ బాబు, ఎం.మాధవిని ఎన్నుకున్నారు.

## పురుగుల మందు తాగి యువకుడు మృతి

**ప్రజాపక్షం/దేవరుప్పుల :** తల్లిదండ్రులు మందలించారని మనస్థాపం చెందిన ఓ యువకుడు పురుగుల మందు తాగి మృతిచెందిన సంఘటన మండలంలోని కోల్కొండ గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కోల్కొండ గ్రామానికి చెందిన బాషంపెల్లి సందీప్‌కు 2020లో పెళ్లి అయిందని, తర్వాత అతనికి కుమారుడు పుట్టి మృతిచెందడంతో మనస్థాపం చెందిన అతను ఏ పని చేయకుండా ఇంటి వద్దే ఉండడంతో తల్లిదండ్రులు మందలించారన్నారు. దీంతో మనస్థాపం చెందిన బాబు క్షణికావేశంలో పురుగుల మందు తాగాడన్నారు. సికింద్రాబాద్ యశోద ఆసుపత్రికి తీసుకెళ్లినా ఫలితం లేకపోవడంతో వైద్యుల సూచన మేరకు జనగామ ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ మృతిచెందాడన్నారు. మృతుని తండ్రి రాములు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.









# ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి :** జడ్పిహెచ్ఎస్ రాజుపేటలో గల పాఠశాలలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సన్మాన సభను ఘనంగా నిర్వహించిన ప్రధానోపాధ్యాయులు బానోతు బాలాజీ పాఠశాలలో గల 230 మంది గల విద్యార్థులలో ముగ్గురు విద్యార్థులు, ఒక ఉపాధ్యాయుడు ఉన్నందున వారికి ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ రోజున ప్రధానోపాధ్యాయులు, పాఠశాలలో స్టాఫ్అందరు కలిసి ఘనంగా వీరిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు వివిధ రకాల క్రీడలు నిర్వహించి వారికి సంబంధించిన శక్తి సామర్థ్యాలను గుర్తించి వారికి పిఎం శ్రీ స్కీంల ద్వారా బహుమానాలను ఉచితంగా ప్రధానోపాధ్యాయులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దివ్యాంగులైన ఉపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచంలో దివ్యాంగులను గుర్తించి వారిలో ఉన్న నైపుణ్యాలను వారి శక్తి సామర్థ్యలను విషయాల వారీగా ప్రభుత్వం గుర్తించి వారికి రావాల్సిన ఉచిత పథకాలను విద్యార్థులకు అందేలా ప్రభుత్వం అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ మెంబర్స్ మద్దెల నాగమణి, శనిగరపు జమున, దాట్ల పద్మ, భూక్య మహాదేవి, వజ్జే సుజాత, వట్టి రాజ్యలక్ష్మి, అనుమ పావని, డి ప్రవీణ్‌కుమార్, గుండారపు శ్రీనివాస్, అల్లం శ్రీనివాస్, కొత్తపల్లి పోషన్న, బరిగెల రాజయ్య, చీపురు రామారావు, కారం గణేష్, సురేందర్ పాల్గొన్నారు.

**నిజాంపేట్ :** నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో మంగళవారం రోజు టిఈఆర్‌పిన ఉపాధ్యాయులు రాజయ్య ఆధ్వర్యంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ఎంఈఓ సంఘని యాదగిరిహాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంగవైకల్యం అనేది మనము చూసే దృష్టిలో వికలాంగుల పట్ల ప్రవర్తించే వైఖరిలో ఉంటుందని అన్నారు. కానీ పిల్లల అంగవైకంలో ఉండదని అన్నారు. సిడబ్ల్యూఎస్ఎన్ పిల్లలను వేరుగా చూడొద్దని వారికి అనుగుణంగా ప్రోత్సహించాలని తెలిపారు. నస్కల్ పాఠశాల సిడబ్ల్యూఎస్ఎన్ పిల్లల ప్రతిభను చూసి మెచ్చుకున్నారు. వికలాంగులకు ఎల్లప్పుడూ సహాయం చేయాలని, ప్రతి ఒక్కరిలో దాగి ఉంటుందని స్కిల్స్‌ను దాన్ని వెలికి తీయడంలో వైకల్యం అడ్డురాదని అన్నారు. గెలవాలని తపన గెలవగలనని నమ్మకం ఉంటే జీవితంలో దేన్నైనా సాధించవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సత్యం రెడ్డి, హెచ్ఎం సాగరిక,ఉపాధ్యాయులు జాకియ, రాజయ్య, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**మహాదేవపూర్:** మండల కేంద్రంలోని బాలుర జడ్పిహెచ్ఎస్ పాఠశాలలోమంగళవారం దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహదేవపూర్ క్లస్టర్ ప్రధానోపాధ్యాయుడు రాజి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఇందులో భాగంగా దివ్యాంగ విద్యార్థులను ప్రోత్సహించేలా వివిధ కార్యక్రమాలను నిర్వమించారు.అనంతరం జిల్లా స్థాయి ఆటలపోటీల్లో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు బహుమతులలను ప్రధానం చేసారు.అనంతరం ప్రధానోపాద్యాయుడు రాజి రెడ్డి మాట్లాడుతూ వైకల్యం శరీరానికే కాని మనసుకు కాదని దివ్యాంగుల్లోనూ ఏదో ఒక నైపుణ్యం దాగి ఉంటుందని వారిని ప్రోత్సహిస్తూ వెలికి తీయడం బాధ్యత అన్నారు.వారి జీవన శైలిలో మార్పు రావాలంటే ప్రతిరోజు పాఠశాలకు పంపించాలని దానితో మానసికంగా,శారీరకంగా అభివృద్ధి చెందుతారని అన్నారు.వైకల్యం శాపం కాదని వారినీ ఉన్నతంగా తీర్చిదిద్ద వచ్చునని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాద్యాయులు సరిత, కళ్యాణి, ఐఈఆర్‌పి నరేష్, ఉపాద్యాయులు ప్రభాకర్ రెడ్డి,అంజనేయులు, ఫిజియో జగదీష్ పాల్గొన్నారు.

**రాయపర్తి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నలుగురు వికలాంగులకు మంగళవారం మైలారం గ్రామానికి చెందిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి బ్యాటరీ సైకిళ్లను అందజేశారు. నిరుపేద వికలాంగులకు అండగా నిలబడాలని ఉద్దేశంతో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బ్యాటరీ సైకిల్ పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. వికలాంగులు వైకల్యం తో బాధపడకుండా మనోధైర్యంతో ముందుకుసాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు, తెలంగాణ ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షుడు సురేంద్ర రాథోడ్ నాయక్, సాయికిరణ్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.



**దుగ్గొండి :** ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు దుగ్గొండి మండలంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని వివిధ పాఠశాలు, గ్రామాల నుంచి హోమ్ బేస్డ్ సెంటర్స్ నుంచి దివ్యాంగులైన పిల్లల తల్లిదండ్రులు వేడుకల్లో పాల్గొనగా స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామస్వామి, ఎమ్మార్సీ నుంచి ఐఈఆర్‌పీ రవి, ఎంఐఎస్ గీత, సీఆర్పీలు భాస్కర్, అరుణ, కృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఈఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ప్రతీ సంవత్సరం డిసెంబరు 3న నిర్వహించడం జరుగుతుందని వికలాంగులు వెనుకబాటుకు గురికాకుండా వారిలో ఆత్మస్తైర్యం పెంపొందించి సమాజంలో వారికంటూ ఒక సుస్థిరమైన స్థానం ఏర్పాటుచేసేలా కార్యక్రమాలు రూపొందించాలని, పట్టుదల ఉంటే అసాధ్యం సుసాధ్యం చేయవచ్చన్నారు. ఎమ్మార్సీ తరపున ఎస్ఎస్ఏ ద్వారా దివ్యాంగుల పిల్లలకు అందించే పరికరాలను పంపిణీ చేయడానికి స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లు సిద్ధంగా ఉంటారన్నారు. మండల కేంద్రానికి ఫిజియోథెరఫి డాక్టర్ రావడం జరుగుతుందని, వారికి అవసరమైన పరికరాలు ఇప్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు రామస్వామి ప్రభుత్వాలు దివ్యాంగుల గురించి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయన్నారు. ఈ సందర్భంగా ఆటల పోటీల్లో గెలుపొందిన దివ్యాంగ విద్యార్థులకు బహుమతులు, తినుబండారాలు అందచేశారు.

## వరంగల్ జిల్లా మేరు సంఘం మహిళా అధ్యక్షురాలిగా సోమ లక్ష్మి



**ప్రజాపక్షం/– ఖిలా వరంగల్ :** మేరు సంఘం వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలిగా సోమలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా సోమ లక్ష్మి మాట్లాడుతూ.. జిల్లా అధ్యక్ష పదవికి తనను ఎన్నుకున్నందుకు జిల్లా అధ్యక్షుడు హరిప్రసాద్‌కు ధన్యవాదాలు తెలిపారు. పురుషులతో సమానంగా మహిళలు అన్ని సమావేశాల్లోని పాల్గొని తమ వంతు సహకారంగా తమ కులవృత్తితోపాటు జీవితాల్ని అభివృద్ధి పథంలో నడపాలన్నారు. ఈ కార్యక్రమంలో దోమకొండ శ్రీనివాస్, కోశాధికారి రామగిరి యాదగిరి స్వామి, ఉపాధ్యక్షుడు కొత్తకొండ విద్యాసాగర్, నందగిరి రజనీకాంత్, పెండ్యాల శ్రీధర్, కార్యదర్శులు గట్ల కృష్ణ, సంఘ సంజీవ, రామగిరి యాదగిరి, అడప నర్సింగరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు కర్నె రవీందర్, రామగిరి గురునాథ్, సోమ శివకుమార్, వరంగల్ పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఓడపల్లి వీరన్న, గూడూరు బాలాజీ, వరంగల్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఆర్టీసి డిపో బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా శివరాజ్ యాదవ్

**ప్రజాపక్షం/జనగామ టౌన్ :** ఆర్టీసి డిపో బీసీ ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులుగా మార్కెట్ కమిటి చైర్మన్ శివరాజ్ యాదవ్‌ను నియమించడం జరిగింది. అదేవిధంగా అధ్యక్షులుగా జిఆర్ లింగం, వర్కింగ్ ప్రెసిడెంట్‌లుగా అంజయ్య, శ్రీనివాస్, కార్యదర్శిగా కె శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా 8 మందిని నియమించడం జరిగింది. అనంతరం స్థానిక బస్‌డిపోలో ఆర్టీసి బీసీ సంఘం నాయకులందరు కలిసి గౌరవ అధ్యక్షుడు శివరాజ్ యాదవ్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం శివరాజ్ యాదవ్ మాట్లాడుతూ తనకు ఈ పదవి బాధ్యతలు అప్పగించిన మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు బీర్ల అయిలయ్య, కడియం శ్రీహరి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు శివరాత్రి దుర్గయ్య, బాలరాజు, కిషన్, వేమన, ఆర్టీసి నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.





## సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/కొమురవెల్లి :** సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం పోసాన్‌పల్లి గ్రామానికి చెందిన బట్టు ప్రమీల, భర్త మల్లేష్‌లకు ప్రభుత్వం నుంచి మంజురైన రూ.24000 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఏర్పుల మహేష్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహాయ సహకారాలు అందించిన మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.




## గొల్ల కురుమలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

ప్రజాపక్షం/పాలకుర్తి : కాంగ్రెస్ ప్రభుత్వం గొల్ల కురుమలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం మండల కమిటి అధ్యక్షుడు బైకాని ఐలేష్, కార్యదర్శి జిట్టబోయిన రమేష్‌లు అన్నారు. మంగళవారం మండల తహశీల్దార్‌కు వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని గొల్ల కురుమల, గొర్రెల పెంపకం దారుల సమస్యల పరిష్కారం కోసం జిల్లాలో ఐక్యంగా పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని పార్టీలకు అతీతంగా ఈనెల 9న చేపట్టే ప్రజాభవన్ ముట్టడిని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వేల్పుల రాజు కుమార్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## డివైడర్‌కు ఢీకొట్టిన బైక్ ముగ్గురికి గాయాలు

ప్రజాపక్షం/కొడకండ్ల: ప్రమాదవశాత్తు బైక్ డివైడర్‌కు ఢీకొట్టడంతో ముగ్గురికి గాయాలైన సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. మంగళవారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం స్థానిక మోడల్ స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న మచ్చ శశిధర్, మచ్చ లెజెండర్‌లు స్కూల్ ముగిసిన అనంతరం మండలంలోని రామవరం గ్రామానికి చెందిన మచ్చ ప్రశాంత్‌ను బైక్‌పై లిఫ్ట్ అడిగి వెళ్తుండగా మోడల్ స్కూల్, పెట్రోల్ బంక్ సమీపంలో బైక్ ప్రమాదవశాత్తు డివైడర్‌కు తగలడంతో ముగ్గురికి గాయాలయ్యాయన్నారు. వెంటనే స్థానికుల సహాయంతో అంబులెన్స్‌లో ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.



## పట్టణాన్ని పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలి

### ఎంఎల్‌ఏ దొంతి మాధవరెడ్డి

ప్రజాపక్షం/ నర్సంపేట: నర్సంపేట పట్టణాన్ని పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని నర్సంపేట ఎంఎల్‌ఏ దొంతి మాధవరెడ్డి అన్నారు. మంగళవారం ప్రజా పాలన విజయోత్సవాల లో భాగంగా అర్బన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం నుండి నుండి కాకతీయ కళాతోరణం వరకు ర్యాలీని నిర్వహించగా ఈర్యాలీని నర్సంపేట ఎంఎల్‌ఏ దొంతి మాధవరెడ్డి, నర్సంపేట మున్సిపాలిటి చైర్ పర్సన్ గుంటి రజనీలు హాజరై ప్రారంభించారు. వరంగల్ అదనపు కలెక్టర్ సంధ్యారాణి, మున్సిపల్ కమిషనర్ జోన, కౌన్సిలర్లు ఎలకంటి విజయ్, ఓర్సుఅంజలి, పెండం లక్ష్మి, వేముల సాంబయ్య, మేనేజర్ సంపత్, జేఏఓ రజనీ, ఏఈ రాజేష్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ బి.నాగరాజు, ఆర్‌పిలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకు ఉద్యోగి దారుణ హత్య






ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : వరంగల్ నగరంలో బ్యాంకు ఉద్యోగి దారుణ హత్యకు గురైన సంఘటన రంగంపేటలో మంగళవారం ఉదయం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే.. కాకతీయ గ్రామీణ బ్యాంకులో విధులు నిర్వర్తిస్తున్న రాజమోహన్ దారుణ హత్యకు గురయ్యాడు. అతడి కాళ్లు, చేతులు తాళ్లతో కట్టి దుండగులు అతికిరాతకంగా కత్తులు, ఇనుప రాడ్లతో హతమార్చారు. అనంతరం మృతదేహాన్ని రోడ్డుపై ఉన్న కారులో వదిలి అక్కడి నుంచి పరారయ్యారు. ఈ క్రమంలోనే మంగళవారం తెల్లవారు జామున అటుగా వెళ్తున్న స్థానికులకు కారులో మృతదేహం కనిపించడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. అయితే నిందితులు పారిపోతున్న దృశ్యాలు అక్కడున్న సిసి కెమెరాలో స్పష్టంగా రికార్డు అయ్యాయి.

ఈ మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. ఈ సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# కొరవడిన ఔషధ నియంత్రణ తనిఖీలు

### జిల్లాలో కానరాని డ్రగ్ ఇన్స్‌పెక్టర్

### తాళం వేసి ఉన్న ఔషధ తనిఖీ కార్యాలయం

### ఇన్‌ఛార్జి అధికారితో ఇబ్బందులు




ప్రజాపక్షం / జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : జయశంకర్ భూపాలపల్లి పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న మెడికల్ షాపులపై ఔషధ నియంత్రణ తనిఖీలు కొరవడింది. జిల్లా కేంద్రంలో మెడికల్ షాపుల నకిలీల విక్రయాలు విచ్చలవిడిగా సాగుతున్నాయి. ఇలాంటి నకిలీ షాపులను కంట్రోల్ చేయడానికి భూపాలపల్లిలో డ్రగ్ ఇన్స్‌పెక్టర్ జాడలేకుండా పోయింది. జిల్లా కేంద్రంలోనే సుమారు 50కి పైగా మెడికల్ షాపులు ఉన్నాయి. అట్లాగే 11 మండలాల పరిధిలో అనేక మెడికల్ షాపులు నడుస్తున్నాయి. ఈ మెడికల్ షాపులలో అడ్డగోలు రేట్లకు విచ్చలవిడిగా జనరిక్ మందులు అమ్ముకొని మెడికల్ షాపు యజమానులు అమాయక ప్రజలను మోసం చేసి సొమ్ముచేసుకుంటున్నారు. వాటిని నియంత్రించవలసిన ఔషధ నియంత్రణ అధికారి జాడలేదని అంటున్నారు. జిల్లాలో ఏ ఒక్కసారి మెడికల్ షాపులను తనిఖీ చేసిన దాఖలాలు కనబడలేదు. అసలు జల్లాలో డ్రగ్ ఇన్స్‌పెక్టర్ ఉన్నాడా లేదా అనే సందిగ్ధం ప్రజల్లో నెలకొన్నది. భూపాలపల్లి ఐడిఓసి కార్యాలయంలో ప్రారంభంలోనే ఔషధ తనిఖీ కార్యాలయం ఎఫ్19లో ఆఫీస్ కేటాయించారు. సుమారు సంవత్సర కాలం గడుస్తున్నా ఇప్పటి వరకు కార్యాలయానికి తాళం వేసి ఉంటుంది. ఇప్పటికి కొంతమందికి ఔషధ నియంత్రణ కార్యాలయం ఎక్కడ ఉన్నదో తెలియని దయనీయ పరిస్థితిలో ఉన్నారు. ఇదిలా ఉంటే అప్పటి ప్రభుత్వం ప్రజలకు పరిపాలన సులభం కోసం జిల్లాలను చేసి ప్రజలకు అన్ని రకాల సేవలు అందేదుకు కృషిచేసిన కాని జిల్లాల ఏర్పాటు నుండి డ్రగ్ ఇన్స్‌పెక్టర్‌ను పూర్తి స్థాయిలో నియమించలేదు ఇన్‌చార్జ్‌లను కొనసాగించడం పరిపాటిగా మారింది. ఇలాంటి తరుణంలో మెడికల్ పేరుతో లక్షల వ్యాపారం జరుగుతున్న ప్రజలకు మందులను అమ్ముతున్న వారిపై నియంత్రించవలసిన సంబంధిత శాఖ మాత్రం నిద్రావస్థలో అయోమయ స్థితిలో ఉంది. డ్రగ్ ఇన్స్‌పెక్టర్ కేవలం మెడికల్ షాపుల యూనియన్ యజమానులతో మాట్లాడుకుని నెలకు ఒక్కసారి లేదా రెండు సార్లు వచ్చి వారికి రావలసిన వాటిపై గుట్టుచప్పుడు లేకుండా మాట్లాడుకొని వెళుతున్న పరిస్థితి కొనసాగుతుంది. ఇలాంటి ముఖ్యమైన శాఖకు కార్యాలయం కేటాయించిన దాన్ని వాడుకునే అధికారి లేకపోవడం శోచనీయం. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపి ఔషధ నియంత్రణ అధికారిపై చర్యలు తీసుకొని జిల్లాలో పూర్తి స్థాయి డ్రగ్ ఇన్స్‌పెక్టర్‌ను నియమించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై జిల్లా డ్రగ్ ఇన్స్‌పెక్టర్‌కు ఫోన్ చేస్తే ఫోన్ లిఫ్ట్ చేయడం లేదు ప్రజలకు జవాబిదారితనంగా పనిచేయవలసిన అధికారి ఫోన్ లిఫ్ట్ చేయకపోవడం సరైందికాదు. ఇన్‌చార్జి అధికారి అయిన ఫోన్‌లో మాట్లాడవలసిన బాధ్యత సంబంధిత అధికారిపై ఉంది.

# జనవరి 11న జిల్లా బాడీ బిల్డింగ్ పోటీల ఎంపిక

### -బాడీ బిల్డింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కొండం సంపత్‌రెడ్డి



ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి : సిద్దిపేట జిల్లా అమెచూర్ బాడి బిల్డింగ్ ఫిట్నెస్ పోటీలు ఎంపిక జనవరి 11న విపంచి ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్లు బాడి బిల్డింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ తెలిపారు. మంగళవారం సిద్దిపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ పోటీలు 50 నుండి 55 కెజీలు, 55 నుండి 60 కెజిలు, 60 నుండి 65కిలోలు, 65 నుండి 70 కిలోలు, 70 నుండి 80 కిలోలు, 80 నుండి 85 కిలోల విభాగాల్లో పోటీల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విజేతలకు బహుమతులు అందచేస్తారన్నారు. మిస్టర్ సిద్దిపేటగా గెలిపొందిన బాడి బిల్డర్ ప్రైజ్‌మని బహుమతిగా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల క్రీడ కారులు ఈ పోటీల్లో పాల్గొనాలని సూచించారు. ఈ సమావేశంలో కోశాదికారి బాలగోని సత్యంగౌడ్, కార్యవర్గ సభ్యులు సిద్దుల శేఖర్, షౌకత్ అప్సర్, అథ్లెటిక్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.



## కంటికి రెప్పలా కాడుకుంటా

### మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు

ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : వరంగల్ తూర్పు నియోజకవర్గం ఓ సిటీలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు ప్రజల నుంచి విజ్ఞప్తులు, వినతులు స్వీకరిస్తూ ప్రజల సమస్యలను సావధానంగా వింటూ సంబంధిత శాఖల అధికారులతో అప్పటికప్పుడే ఫోన్‌లో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. ప్రజలకు ఎల్లవేళలా కొండా దంపతులు అందుబాటులో ఉంటారని.. ఏ సమస్యలున్నా ప్రజలు ఎలాంటి పైరవీలు చేయకుండా నిరభ్యంతరంగా తనను సంప్రదించవచ్చని కార్యకర్తలు, నాయకులకు ఏ ఆపద వచ్చినా కొండా దంపతులు కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు ప్రజలకు మరోసారి స్పష్టం చేశారు.

## నేడు క్రీడోత్సవాలు

### కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

ప్రజాపక్షం/జనగామ టౌన్ : ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల వేడుకలను డిసెంబర్ 1 నుండి 9వరకు నిర్వహించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో నేడు స్థానిక మినీస్టేడియంలో క్రీడలను నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాప్రతినిధులకు, జిల్లా అధికారులకు, పాత్రికేయులకు క్రీడలను నిర్వహించడం జరుగుతుందన్నారు.



## మాదిగజాతిని ఒకే వేదిక మీదకి తీసుకురావాలి

### రాష్ట్ర కమిటీ ఎన్నిక

### మాస్ వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దెపాక రవిందర్

ప్రజాపక్షం/వర్ధన్నపేట : మాదిగ జాతి ఐక్యత, అభివృద్ధి కోసం నూతనంగా ఎన్నికైన కమిటీ కృషి చేయాలని మాదిగ ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దెపాక రవిందర్ సూచించారు. సోమవారం హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన రాష్ట్రస్థాయి విస్తృత సమావేశంలో మాదిగల ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీని రవిందర్ ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా సంఘాన్ని బలోపేతం చేస్తూ జిల్లా, మండల,గ్రామ కమిటీల ఏర్పాటు ద్వారా క్షేత్రస్థాయి నుండి అన్ని పార్టీలలో వివిధ సంఘాలలో ఉన్న మాదిగజాతిని ఒకే వేదిక మీదకి తీసుకువచ్చే విధంగా నూతనంగా ఎన్నికైన రాష్ట్ర కమిటీ కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్ర కమిటీలో వివిధ పార్టీల,సంఘాలను కలుపుకొని కమిటీలో భాగస్వాములను చేశామని తెలిపారు. మాస్ రాష్ట్ర కమిటీ అధ్యక్షులుగా జన్ను రాములు మాస్ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు జన్ను రాములు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇమ్మడి పవిత్రన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రామ్ సారయ్య, రాష్ట్ర కార్యదర్శులు మాతంగి లక్ష్మణ్, గాదె సుధాకర్, ప్రచార కార్యదర్శులు జన్ను నరసయ్య, గ్యార శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు మారెపెల్లి ఎల్లయ్య, ములుగు మైసయ్య, ఎడ్ల కుమార్, గౌరవ సలహాదారులు ఇమ్మడి విజయ్ పాల్,డాక్టర్ జిలుకర శ్రీనివాస్, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కమిటీ సంవత్సరం పాటు పదవి కాలంలో ఉంటూ రాష్ట్రంలో ఉన్న జాతి ఐక్యత,అభివృద్ధి చేయడంలో కృషి చేయాలని కోరుతూ నూతనంగా ఎన్నిక కాబడిన కమిటీకి రవిందర్ అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**ప్రజాపక్షం/గజ్వేల్:** నియోజకవర్గం లోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కేసీఆర్ సహకారంతో మంజూరైన సిఎంఆర్ ఎఫ్ చెక్కులను ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి, ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు నవాజ్ మీరా, మండల పార్టీ అధ్యక్షులు బెండ మధు, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి, నాయకులు కనకయ్య, మల్లేశం, ఆకుల దేవేందర్, ఉమర్, రమేష్ గౌడ్, జాఫర్ ఖాన్, ఖాసిం, స్వామి, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దృఢ నమ్మకంతో ముందడుగు వేయాలి అంగవైకల్యం అడ్డురాదు



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో మంగళవారం రోజు టిఈ ఆర్పిన ఉపాధ్యాయులు రాజయ్య ఆధ్వర్యంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ఎంఈఓ సంఘని యాదగిరిహాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంగవైకల్యం అనేది మనము చూసే దృష్టిలో వికలాంగుల పట్ల ప్రవర్తించే వైఖరిలో ఉంటుందని అన్నారు. కానీ పిల్లల అంగవైకంలో ఉండదని అన్నారు. సిడబ్ల్యూ ఎస్ఎన్ పిల్లలను వేరుగా చూడొద్దని వారికి అనుగుణంగా ప్రోత్సహించాలని తెలిపారు. నస్కల్ పాఠశాల సిడబ్ల్యూఎస్ఎన్ పిల్లల ప్రతిభను చూసి మెచ్చుకున్నారు. వికలాంగులకు ఎల్లప్పుడూ సహాయం చేయాలని, ప్రతి ఒక్కరిలో దాగి ఉంటుందని స్కిల్స్ ను దాన్ని వెలికి తీయడంలో వైకల్యం అడ్డురాదని అన్నారు. గెలవాలని తపన గెలవగలనని నమ్మంక ఉంటే జీవితంలో దేన్నైనా సాధించవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సత్యం రెడ్డి, హెచ్ఎంసాగరిక,ఉపాధ్యాయులు జాకియ, రాజయ్య, పిల్లల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## బిజెపి అంటేనే నిజాలను అబద్ధాలు చెప్పి పార్టీ

ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తాం



**ప్రజాపక్షం/నర్సాపూర్:** బిజెపి పార్టీ అంటేనే నిజాలను అబద్ధాలు చెప్పే పార్టీ అని నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూలకంటి ఆంజనేయులు బిజెపి పార్టీ అంటే నిజాలను అబద్ధాలు చెప్పి పార్టీ అని నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూలకంటి ఆంజనేయులు విమర్శించారు. మంగళవారం నర్సాపూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక బిజెపి టిఆర్ఎస్ రెండు పార్టీలు కాంగ్రెస్ ప్రభుత్వం పై దుమ్మెత్తి పోస్తున్నాయన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో చేయని, అభివృద్ధి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో చేసి చూపిస్తున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి యామిని చిత్తశుద్ధితో అమలు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అవుతున్నందున ప్రజా పాలన విజయోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా డిసెంబర్ 7వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినందున డిసెంబర్ 9వ తేదీన సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా వివిధ కార్యక్రమాల నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సువాసిని రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి తదితరులు ఉన్నారు.

## తెలంగాణ సాధనలో...శ్రీకాంతాచారి సేవలు చిరస్మరణీయం



**ప్రజాపక్షం/గజ్వేల్:** ప్రత్యేక రాష్ట్ర సాధనలో తొలి విద్యార్థి అమరుడు శ్రీకాంతా చారి కాగా, ఆయన సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి, రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్ లోని ఎమ్మెల్యే క్యాంపు వద్ద మలిదశ ఉద్యమకారుడు శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, గజ్వేల్ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కియొద్దీన్, మండల పార్టీ అధ్యక్షుడు బెండ మధు, గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, గజ్వేల్ ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి, మాజీ మండల మాజీ వైస్ చైర్మన్ కృష్ణ గౌడ్, నేతలు శ్రీనివాస్ రెడ్డి, దయాకర్ రెడ్డి, రాజారావు, ఆకుల దేవేందర్, భూపాల్ రెడ్డి, జాఫర్ ఖాన్, కనకయ్య, ఉమర్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలో...బడుగులకు పెద్దపీట

ప్రజా పాలనలో... ప్రజలకే అధికారం

ఇందిరమ్మ లబ్ధిదారుల్లో పేద వర్గాలకు ప్రాధాన్యత



**ప్రజాపక్షం/గజ్వేల్:** ఇందిరమ్మ రాజ్యంలో బడుగులకే పెద్దపీట వేస్తుండగా, ప్రజా పాలనలో పూర్తి అధికారాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకే వర్తింపజేసినట్లు పీసీసీ ఇందిరమ్మ కమిటీల సమన్వయకర్త, మేయర్ పారిజాత పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్ లో ఇందిరమ్మ కమిటీ సభ్యుల సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డితో కలిసి ప్రసంగించారు. ఇందిరమ్మ రాజ్యంలో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటూ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రాధాన్యత ఇస్తుండగా, ఇందిరమ్మ ఇండ్ల మంజూరీలో దివ్యాంగులు, పారిశుద్ధ కార్మికులు, వ్యవసాయ కూలీలు, నిరుపేదలకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు స్పష్టం చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో పథకాలన్నింటిని తమ అనుచరులకే వర్తింపజేయగా, రైతులు, పేదల పక్షాన నిలుస్తూ రేవంత్ రెడ్డి సకల జనుల అభ్యున్నతికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి సందీప్ రెడ్డి, రవీందర్ రెడ్డి, కిష్ణాగౌడ్, మాజీ ఎంపీపీ మోహన్, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు గంగిశెట్టి రాజు, నాయకులు లక్ష్మారెడ్డి, సుభాష్ చంద్ర బోస్, రామచంద్రాచారి, జహీర్, గాడిపల్లి శ్రీనివాస్, నేత నాగరాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.


## దివ్యాంగుల సంక్షేమానికి పెద్దపీట



**ప్రజాపక్షం/పటాన్‌చెరు :** ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవాల భాగంగా పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి దివ్యాంగుల సంక్షేమానికి మరింత ప్రాదాన్యత ఇచ్చారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిహెచ్ఎంసి కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పటాన్చెరు సర్కిల్ పరిధిలోని 3 డివిజన్లకు చెందిన 225 మంది దివ్యాంగులకు పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా రూ. 17.97 లక్షల విలువైన వినికిడి యంత్రాలు ,వీల్ చైర్లు, చేతి కర్రలు, ట్రైసైకిళ్లు పంఫిణి చేశారు. కార్యక్రమంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దివ్యాంగులు తమ ఆత్మవిశ్వాసంతో అన్ని రంగాల్లో ముందుకు సాగుతుండడం సంతోషకరమన్నారు. నియోజకవర్గంలో దివ్యాంగుల అభ్యున్నతికి ఎల్లప్పుడు పూర్తిస్థాయిలో సహకరిస్తామని తెలిపారు. గతంలో 400 మంది దివ్యాంగుల అభ్యున్నతికి ఎల్లప్పుడు పూర్తిస్థాయిలో సహకరిస్తామని తెలిపారు. గతంలో 400 మంది దివ్యాంగులకు నాలుగు కోట్ల రూపాయల సొంత నిధులతో ద్విచక్ర వాహనాలు పంఫిణి చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ భవిష్యతులో మరింత సేవలందించేందుకు సిద్ధమని అన్నారు. ఆ కార్యక్రమంలో కార్పొరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, సింధు , ఆదర్స్ రెడి పుష్ప నగేష్, జిహెచ్ ఎంసి డిప్యూటి కమీషనర్ సురేష్, సిఐ వినాయక్ రెడ్డి ,అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో టైరు పేలి.... స్కూల్ బస్సును ఢీకొన్న ఆటో

బడి పిల్లలు క్షేమం... ఆటో డ్రైవర్ కు తీవ్ర గాయాలు



**ప్రజాపక్షం/పాపన్నపేట:** గుడ్స్ ఆటో చక్రం టైరు పగిలి ఎదురుగా వస్తున్న ప్రయివేటు పాఠశాల బస్సును ఢీ కొనగా ఆటో చాలకుడైన ఏళ్ళనొల్ల సాయిలు కు తీవ్ర గాయాలు అయిన సంఘటన పాపన్నపేట మండల పరిధిలోని ఎల్లపూర్ వంతెన పై మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మెదక్ పట్టణం నుండి ఓ ప్రయివేటు పాఠశాల నుండి బడి పిల్లలను గ్రామాల లో దింపేందుకు ఎల్లపూర్ వైపు వస్తున్న క్రమంలో ఎల్లాపూర్ నుండి మెదక్ వెళుతున్న గూడ్స్ ఆటో వంతెన పై టైరు పగిలి ఎదురుగా వస్తున్న ప్రయివేటు పాఠశాల బస్సును ఢీ కొనడంతో ఆటో చాలకుడికి గాయాలు కాగా బస్సు తృటిలో పెను ప్రమాదం నుండి తప్పగా అందులో ఉన్న బడి పిల్లలకు ఎలాంటి ప్రమాదం సంబవించక పోవడంతో పిల్లల తల్లిదండ్రులు అందరూ ఊపిరిపీల్చుకున్నారు. దీంతో మెదక్ బొడ్మట్పల్లి రహదారి రాకపోకలకు అంతరాయం ఏర్పడటంతో ఇరు ప్రక్కల వాహనాలు పెద్ద సంఖ్యలో నిలిచి పోవడంతో ఈ విషయం తెలుసుకున్న పాపన్నపేట పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రున్ని ఆటో నుండి బయటకు తీసి చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించి ఇరుప్రక్కల నిలిచిన వాహనాలను క్రమేపిన పంపించి రహదారినీ క్లియర్ చేసి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ సంగన్న తెలిపారు.

## పులిమామిడి నవీన్ గుప్తా ఔదార్యం..

**ప్రజాపక్షం/శివ్వంపేట :** ఓకే గ్రామంలో మూడు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన సినియర్ కాంగ్రెస్ నాయకుడు పులి మామిడి నవీన్ గుప్తా ఔదర్యం చాటాడు. శివ్వంపేట మండల పరిధిలోని చిన్నగొట్టిముక్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త షేక్ రహీం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగ పార్టీ శ్రేణుల ద్వారా విషయం తెలుసుకున్న శివ్వంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా వారి కుటుంబాన్ని పరామర్శించి రూ. 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సయ్యద్ ఎజాజ్ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగ వారి కుటుంబాన్ని పరామర్శించి రూ. 5 వేలు రూపాయలు సహాయం అంద చేశారు. అదేవిధంగా గుమ్మడి కృష్ణ మృతి చెందిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి రూ. 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రహ్లాద్ చారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రామ్ చందర్‌రావు పటేల్, షేక్ అలీ, శ్యామ్, అల్తాఫ్, జనార్ధన్, హరి కృష్ణ, గఫూర్, అబ్బాస్, ఫిరోజ్, ఆంజనేయులు, రాములు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినులు రాష్ట్రస్థాయి సైన్స్ ఫేర్‌కు ఎంపిక

**ప్రజాపక్షం/టేక్మాల్:** జిల్లా స్థాయి సైన్స్ ఫేర్‌లో ప్రథమ బహుమతి సాధించి రాష్ట్రస్థాయి సైన్స్ ఫేర్‌కు ఎంపికైన జడ్పిఎచ్ఎస్ విద్యార్థినులు ఐశ్వర్య, రేణుకల ప్రతిభ పాఠశాల గర్వకారణమని ప్రధానోపాధ్యాయులు రాజేంద్రప్రసాద్ ప్రశంసించారు. మంగళవారం పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో సైన్స్ టీచర్ ఉమామహేశ్వర రాజ్, ఏఏపిసి చైర్మన్ భాలమని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అంతరించిపోతున్న జీవరాసుల రక్షణ అనే అంశంపై చేసిన ప్రాజెక్ట్ ద్వారా విద్యార్థినులు చక్కటి ప్రతిభ కనబరిచారని, అదే విధంగా వారి నైపుణ్యాన్ని గుర్తించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయడం పట్ల గర్వంగా ఉందని వారు అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల తరపున విద్యార్థినులను ఘనంగా సన్మానించి, రాష్ట్రస్థాయి పోటీలలో విజయం సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా రేణుక మాతా అభిషేకం

**ప్రజాపక్షం/కొల్చారం:** ఆది శక్తి పరాశక్తి అయినా రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకుంటే సర్వ పాపాలు తొలగిపోతాయని కరంట్ ఉమా రాజ గౌడ్ దంపతులు కోరుకున్నారు. అమ్మను నమ్ముకుని చేసిన పనులు సత్ఫలితాల నిస్తాయని పేర్కొన్నారు. మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తృతీయ వార్షికోత్సవము అనంతరం 50వ మంగళవారం శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో దంపతులచే శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అభిషేక, అలంకరణ, అర్చన కార్యక్రమం నిర్వహించగా ప్రకాష్ పంతులు వేద మంత్రోచ్ఛారణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, నాగభూషణం, రామకృష్ణ గౌడ్, అశోక్ గౌడ్, లక్ష్మి నారాయణ గౌడ్, శివకుమార్ స్వామి, అనిల్, పాపగౌడ్, కిరణ్ గౌడ్, చిన్న రాములు, నర్సిములు, నాగ రాజు, పాంండ్ర వెంకటేశం, అంజయ్య, చంటయ్య తదితరులు పాల్గొన్నారు.